31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 05 జులై 2026 పేజీలు : 8

## విద్యా, వైద్యంలో జిల్లా అగ్రస్థానం

- రూ. 2.62 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ
- ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలి
- జిల్లాలో సరిపడ యూరియా నిల్వలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) జూలై 4 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 578 మంది -2లో

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి



- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సర్కారు లక్ష్యం
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 4:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం జైన గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి ఆదర్శమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్య, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. పేదల కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు -2లో

### ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వ్యసనంతో

## మహిళను కిడ్నాప్, ఆపై హత్యాయత్నం



- హత్యాయత్నం చేసిన నిందితుడి అరెస్ట్
- సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు




**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, జూలై 4 :** ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు నష్టపోయి, అప్పుల ఒత్తిడితో మహిళను కిడ్నాప్ చేసి, బంగారు ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ -2లో



# కొడుకును చివరిసారి చూపించండి సారు

- ఐలాపూర్ కుటుంబం ఆర్తనాదం
- రెండు రాష్ట్రాల మధ్య నలిగిపోతున్న మృతదేహం ఫైలు
- 35 రోజులుగా సాగుతున్న అధికారుల జాప్యం






**చురకలు ప్రతినిధి, జగిత్యాల/కోరుట్ల, జూలై 4 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి అంకం రాహుల్ మే 27న ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండ వద్ద మృతి చెందిన ఘటనలో రెండు రాష్ట్రాల పోలీస్ సమన్వయ లోపం, చట్టపరమైన విధానాల జాప్యం వల్ల కుటుంబం తీవ్ర వేదనకు గురవుతోంది. మృతి చెంది 35 రోజులు దాటినా మృతదేహం తెలంగాణకు రాకపోవడంతో "కనీసం శవమైనా ఇవ్వండి" అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

**కుటుంబ సభ్యుల ఆవేదన...**

రాహుల్ తల్లి మాట్లాడుతూ మా బిడ్డ బతికి లేడు సార్... కనీసం ఒక్కసారి చూసుకుని కర్మకాండ చేసుకునే అదృష్టం కూడా లేకుండా చేశారు. 35 రోజులుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాం. ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతున్నారు. కొడుకు శవం కోసం బిచ్చగాళ్లలా అడుక్కోవాల్సి వస్తోంది. మాకు న్యాయం చేయండి సార్. మా కొడుకు దేహాన్ని ఇంటికి తెచ్చుకునేలా సీఎం సార్ దయ చూపించాలి అంటూ రోదించింది. తండ్రి మాట్లాడుతూ మే 27న ఉదయం టూర్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. సాయంత్రానికి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. మూడు రోజులు ఎదురుచూసి 30న మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాం. 31న పోలీసులు మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఈ రోజు వరకు అటు సింగరాయకొండ, ఇటు కోరుట్ల, హైదరాబాద్‌లోని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. శవపరీక్ష అయిపోయింది, ఫార్మాలిటీలు అయిపోయాయంటారు. కానీ ఫైలు మాత్రం కదలడం లేదు. మాకు న్యాయం కావాలి అని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండు రాష్ట్రాల పోలీస్ సమన్వయంలో జాప్యం.. మే 30న సింగరాయకొండ పోలీసులు ఒంగోలు జిల్లా పరిధిలో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి శవాగారానికి తరలించారు. మే 31న రాహుల్ కుటుంబం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు ఇచ్చింది. తెలంగాణ పోలీసులు ఆంధ్రప్రదేశ్ పోలీసులకు సమాచారం అందించారు. రెండు రాష్ట్రాల పోలీసులు సంప్రదించుకుని మృతదేహాన్ని గుర్తించారు. జూన్ 1 నుండి జూలై 3 వరకు గుర్తింపు ప్రక్రియ, శవపరీక్ష, చట్టపరమైన విధానాలు పూర్తయినా, ఇంటర్ స్టేట్ మృతదేహాల తరలింపు కోసం అవసరమైన -2లో

## నిరుపేదల కలలను ప్రభుత్వం సాకారం చేస్తుంది

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి జూలై 4:** నిరుపేదల సొంతిటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి మండలం కోసునూరుపల్లె గ్రామంలో ఎన్నం సుజాత-మల్లారెడ్డికి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం జరుగగా, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనమట్ల దినేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చినుముల లావణ్య, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**మొదటి పేజీ తరువాయి...**చేస్తున్నామని మంత్రి తెలిపారు. నిరు పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులకు రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లిస్తున్నమని తెలిపారు. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అసమానతులను దూరం చేయడానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కొడుకును చివరిసారి చూపించండి సారు...

**మొదటి పేజీ తరువాయి...** అవసరమైన అనుమతులు, కోర్టు అనుమతి, ఉన్నతాధికారుల ఆమోదం కోసం ఫైలు అటూ ఇటూ తిరుగుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య సమాచార మార్పిడిలో జాప్యం, సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఫైలు 35 రోజులుగా పెండింగ్‌లో ఉందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. శవపరీక్ష పూర్తయిన తర్వాత మృతదేహాన్ని 72 గంటల్లోగా కుటుంబానికి అప్పగించాలనే నిబంధనలు ఉన్నా, ఇక్కడ మాత్రం ఐదు వారాలు గడుస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడు తున్నారు.

**విద్యార్థి సంఘాల డిమాండ్...**

విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు రంగంలోకి దిగారు. రెండు రాష్ట్రాల డిజిపిలు వెంటనే జోక్యం చేసుకుని సమన్వయంతో మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఒక యువకుడు చనిపోయాడు. అతని కుటుంబం 35 రోజులుగా శవం కోసం ఎదురుచూస్తోంది. ఇది మానవత్వానికి విరుద్ధం. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖలు వెంటనే స్పందించాలి. లేదంటే హైదరాబాద్‌లో చలో సీఎం నివాసం కార్యక్రమం చేసి సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

**ఐలాపూర్ గ్రామంలో విషాద ఛాయలు...**

ఐలాపూర్ గ్రామమంతా దుఃఖసాగరంలో మునిగిపోయింది. యువకుడి మరణ వార్తతో గ్రామస్తులు షాక్ అయ్యారు. మృతదేహం రాకపోవడంతో అంత్యక్రియలు జరపలేకపోతున్నామని, ఇది తమను మరింత కుమిలిపోయేలా చేస్తోందని గ్రామ పెద్దలు అంటున్నారు. కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు.

**ప్రజా సంఘాల విజ్ఞప్తి...**

ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇంటర్ స్టేట్ కేసుల్లో ఇంత జాప్యం సహించరానిదని, అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. తెలంగాణ సీఎం, ఏపీ సీఎం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా, వైద్యంలో జిల్లా అగ్రస్థానం

**మొదటి పేజీ తరువాయి...**

సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్య మంత్రి సహాయ నిధి) లబ్దిదారులకు ?2,62,64,750/- రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేసి అనంతరం పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి చెందిన 101 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులకు ?1,01,36,74 5 /- రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజ యరమణ రావు మాట్లాడుతూ... నియో జకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రూ.2.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రాష్ట ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలోని పలువురు అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి భరోసాగా ఎల్ ఓసి ద్వారా 348 మందికి 9 కోట్ల 88 లక్షల 38 వేల 750 రూపాయల వరకు లబ్ధిదారులకు అందజేసి వారికి బాసటగా నిలిచామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు కొనసాగిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అం డగా నిలుస్తున్నామని అన్నారు. మహిళల సాధికారతకు ఇవి దోహదపడుతున్నా యని, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు గారు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు వెళు _న్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యే విధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో మరియు వైద్య రంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపులు పొందినట్లు తెలిపారు.వానాకాలం సీజన్ పెట్టుబడి సాయంగా తొలి విడతలో 44.28 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,482.02 కోట్లు జమ చేశామని దశలవారీగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.పంటల మార్పిడి గురించి రైతంగానికి సూచించడమే కాకుండా తానే స్వయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెట్టి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో పంటల మార్పిడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న దిగుబడులు అధికంగా వస్తున్నాయని, ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే చెల్లింపులు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించడం జరిగింది. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు గుర్తించాలని సూచించారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఇంకా అవసరమైతే యూరియాను తెప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల్లోనే తప్ప చేతల్లో మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగపడటం లేదన్నారు. వడ్లు, మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి చేయూత అందించడం లేదని అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనసు పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వ్యసనంతో మహిళను కిడ్నాప్, ఆపై హత్యాయత్నం

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు.శనివారం సాయంత్రం పోలీసు హెడ్క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో. సంఘటన తీరును సీపీ వివరించారు.జూలై 1న ఉదయం 1000 గంటలకు కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలోని లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అనే మహిళ అదృశ్యమైన ఘటనపై తొలుత కరీంనగర్-3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తులో మహిళను కిడ్నాప్ చేసి దోపిడీ చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు తేలడంతో కేసును కరీంనగర్-1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో గొల్లపల్లి గ్రామానికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21), డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడు జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, కలర్ ట్రేడింగ్ గేమ్స్‌కు బానిసై సుమారు రూ.4 లక్షలు నష్టపోయాడు. అదనంగా పలు లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకుని వసూళ్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండటంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరానికి పథకం రచించాడు.నేరానికి వారం రోజుల ముందే నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించిన నిందితుడు, 01-07-2026 న టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద ఒంటరిగా ఉన్న బాధితురాలిని లక్ష్యంగా ఎంచుకున్నాడు. ర్యాపిడో బైక్‌ను బుక్ చేసి బాధితురాలిని తిమ్మాపూర్ వైపు తీసుకెళ్లి, అనంతరం నుస్తులాపూర్ గ్రామ శివారులో పొలాల వైపు తీసుకెళ్లాడు. అక్కడ బాధితురాలిపై దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు పుస్తెలు రెండు, ఐదు బంగారు గుండ్లు, ఒక బంగారు చెవిపోగు (అన్నీ కలిపి ఐదు గ్రాములు), 20 గ్రాముల వెండి మట్టెలను దోచుకున్నాడు.అనంతరం తన నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో బాధితురాలిని వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. బాధితురాలు బావిలో ఉన్న తాడును పట్టుకుని ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించగా, ఆమె ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రతకకూడదనే ఉద్దేశంతో, బ్రతికితే తనను గుర్తించే అవకాశం ఉందని భావించి, ఆమె పట్టుకున్న తాడును కూడా కత్తిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాధితురాలికి ఈత రావడంతో బావిలో ఉన్న మోటార్ పైపులకు కట్టిన మరో తాడును పట్టుకుని రాత్రంతా బావిలోనే ప్రాణభయంతో గడిపింది. మరుసటి రోజు ఉదయం పొలం వద్దకు వచ్చిన రైతులు ఆమె కేకలు విని తాళ్లు, మంచం సహాయంతో బయటకు తీసి రక్షించారు. అనంతరం ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కరీంనగర్‌కు తరలించి చికిత్స అందించారు.కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, సెల్‌ఫోన్ విశ్లేషణ, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఆధారంగా నిందితుడిని మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.నిందితుడి వద్ద నుంచి నిందితుడి మొబైల్ ఫోన్, బాధితురాలి మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను, రూ.5,000 నగదు, బాధితురాలి 20 గ్రాముల వెండి మెట్టెలను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. దోచుకున్న బంగారు ఆభరణాలను కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని ఓ నగల వ్యాపారి అయిన వెనుమనోహర చారికి కి విక్రయించి రూ.30,000 పొందినట్లు విచారణలో వెల్లడైంది. ఆ బంగారు నగల వ్యాపారి అయిన వేణు మనోహర చారి వద్ద నుంచి బంగారు పుస్తెలు, ఐదు బంగారు గుండ్లు, 20 గ్రాముల వెండి మట్టెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో మిగిలిన ఆస్తి స్వాధీనం, శాస్త్రీయ ఆధారాల సేకరణ, ఇతర సాక్ష్యాల సమీకరణ పూర్తి చేసి త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, అక్రమ బెట్టింగ్ యాప్‌లు వ్యక్తులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసి చివరకు తీవ్రమైన నేరాలకు దారి తీసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి యాప్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.అలాగే కూలీ పనుల కోసం లేబర్ అడ్డాల వద్ద వేచి ఉండే అమాయకులను లక్ష్యంగా చేసుకుని కొందరు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటీవల ఇదే తరహాలో కూలీ పనికి తీసుకెళ్తామని చెప్పి ఒక వ్యక్తిని గదిలో నిర్బంధించి దాడి చేసి నగదు దోచుకున్న కేసును కూడా కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు ఛేదించిన విషయాన్ని గుర్తు చేశారు.కూలీలు అపరిచిత వ్యక్తులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని, పనికి తీసుకెళ్లే వ్యక్తుల వివరాలు, వాహనం నంబర్, గమ్య స్థానం వంటి సమాచారాన్ని తప్పని సరిగా కుటుంబ సభ్యులకు లేదా తోటి కూలీలకు తెలియజేసి వెళ్లాలని సూచించారు.

# సబ్సిడీ ద్వారా రైతులకు అందుబాటులో కందుల విత్తనాలు

**-మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (04) :** సబ్సిడీ ద్వారా రైతులకు అందుబాటులో కందుల విత్తనాలు ఉన్నట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్ శనివారం తెలిపారు.భారత ప్రభుత్వ జాతీయ పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ పథకం కింద మండలంలోని రైతుకోసం రైతువేదికలో రైతులకు కందులు విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని,ప్రతి విత్తన ప్యాకెట్ పూర్తి ధర రూ.520 కాగా, ప్రభుత్వం రూ.120 సబ్సిడీ అందిస్తోంది. దీంతో రైతులు కేవలం రూ.400 మాత్రమే చెల్లించి విత్తనాలను పొందవచ్చన్నారు.అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపితో సమీప రైతు వేదికను సంప్రదించి సబ్సిడీపై కందుల విత్తనాలను పొందాలని ,పరిమిత నిల్వ మాత్రమే అందుబాటులో ఉన్నందున, అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన హామి ప్రకారం సిపిఎస్ రద్దు చేయ్యాలి

**-తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన ఉపాధ్యాయ సంఘం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (04) :** ముఖ్యమంత్రి ఇచ్చిన హమి ప్రకారం సిపిఎస్ రద్దు చేయ్యాలని కోరుతు శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో మండల తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని 51% ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను,ఈ కుబేర్‌లో ఉన్న బిల్లులను సత్తరమే చెల్లించాలని కేజీబీవీ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దారులకు వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో తపస్ మండల శాఖ అధ్యక్షులు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి భవాని, కీర్తి ,సౌజన్య ,విజయ, స్వర్ణలత, ఉజ్వల, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాజేందర్, మహేష్, చంద్రశేఖర్, శివ కుమార్, రఘునాథ్ ,నరేష్ శ్రీనివాస్, గంగయ్య ,రమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 4 :** అంతర్ రాష్ట్ర దొంగను శనివారం ధర్మపురి పోలీసులు అరెస్టు చేశారు.ఎస్సై జి.మహేష్ వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో 2024 నవంబర్ లో ఏలేటి లక్ష్మణ్ నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు,వెండి ఆభరణాలను అపహరించారు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, సీసీ టీవీ ఫుటేజీ,సాంకేతిక సమాచారంతోపాటు పలువురిని విచారించగా నిందితులు స్థానిక బిర్యానీ సెంటర్లో పనిచేసి అనంతరం తమ రాష్ట్రం ఒడిషాకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై జి.మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఒడిశా రాష్ట్రానికి వెళ్లి నిందితుడు రెహ్మాన్ బాక్స్ (30) ను అదుపులోకి తీసుకుని కేసుకు సంబంధించిన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు అనంతరం ట్రాన్సిట్ రిమాండ్ పై ధర్మపురికి తీసుకువచ్చి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉండగా గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు మహేష్,మిర్యాల రవీందర్, కానిస్టేబుళ్లు రణధీర్,కిరణ్ లను ఎస్పీ,డీఎస్పీ లు అభినందించారు

# ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూలై 4 :** తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకల పట్టణంలో ఘనంగా జరిగాయి. మండలంలోని బండలింగాపూర్ గండి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడ కార్యకర్తలు నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు.అనంతరం పట్టణం లోని కన్వేన్షన్ హాల్‌లో జరిగిన జన్మదిన వేడుకలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనముగా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ అవసరం ఉన్న అన్న అంటే నేనున్నానంటూ సమస్యల పరిష్కారమే కృషి చేస్తున్న జువ్వాడి నర్సింగరావు కు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలకు విచ్చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఖైదీలకు ఉచిత న్యాయసహాయంపై అవగాహన




**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 4 :** జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు శనివారం స్పెషల్ సబ్ జైలును సందర్శించి ఖైదీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం ప్రాముఖ్యత, చట్టపరంగా వారికి ఉన్న హక్కులు, డిఎల్ఎస్ఏ ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం ఖైదీలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి కేసులకు సంబంధించిన న్యాయ సహాయ అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఖైదీ ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు కలిగి ఉన్నారని, అవసరమైన వారు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలని జడ్జి నాగేశ్వర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు జైలర్ మొగిలేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. చంద్ర మోహన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ ఆర్. విజయ్ కృష్ణ, చి. అనురాధ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 4 :** స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని మినీ స్టేడియంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన చూపిన దేశభక్తి, సేవా భావం, నైతిక విలువలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి, జింక రామాంజనేయులు,సింగం గంగాధర్, వేముల పోచామల్లు, నాయిని సంజీవ్ రావు, వేముల దేవరాజం,వొరుగంటి ప్రభాకర్ రావు, గంద్ర ప్రవీణ్ రావు, నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి,బొందుకూరి శ్రీనివాస్, చిలుక రాజన్న, కస్తూరి శంకర్,జనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డివిజన్ పవర్ జేఏసీ ఏర్పాటు



**చురకలు విలేకరి,మెట్ పల్లి, జూలై 4 :** మెట్ పల్లి డివిజన్ పవర్ జేఏసీ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ చైర్మన్‌గా మునుగురి లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీగా జరుపుల హరిప్రసాద్ ఎన్నికయ్యారు. విద్యుత్ శాఖ కార్మికుల హక్కుల కోసం జేఏసీ కృషి చేస్తుందని జిల్లా చైర్మెన్ అజీజ్, సెక్రటరీ జనరల్ రాంజీ నాయక్ తెలిపారు. వేణు, గోపాల్ రెడ్డి, సురేష్, రవీందర్, అనంతం, శ్రీనివాస్, శంకర్, నరహరిలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 4 :** దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.శనివారం తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 80వవర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ ధర్మపురి రోడ్డు విజయపురి కాలనీలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య త్యాగం, ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు.వెట్టిచాకిరీకి వ్యతిరేకం గా నిప్పుకణికలా నిలిచిన దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికారు. ఆయన చూపిన మార్గంలో యువత నడవాల్సిన అవసరం ఉందని,ప్రజాస్వామ్య విలువల కోసం,పేదల హక్కుల కోసం కొమురయ్య చేసిన పోరాటం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,ఏఎంసి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెట్టే గంగాధర్, దయాళ చంద్రకళ శంకర్, కోరే జయ గంగమల్లు, పిట్ట ధర్మరాజు, చీటి లక్ష్మీ నారాయణ, కూతురు శేఖర్, మమత రామకృష్ణారెడ్డి, దుమల రాజ్ కుమార్, జుంబర్తిరాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్ కుమార్, జిల్లా యూత్ ఉప అధ్యక్షులు సాయి, పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల మల్లయ్య, దయాళ మల్లారెడ్డి, కురుమ సంఘం సభ్యులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-జిల్లా మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 4 :** ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావలసిన ఆరు డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, పెండింగ్ ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ టిపియుఎస్ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మల్లాపూర్ తహసీల్దార్ రాంచందర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, ఆరు డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, ఇతర పెండింగ్ బకాయిలను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.

# 51శాతం ఫిట్మెంట్ను ప్రకటించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 4 :** పిఆర్సి రిపోర్టును ప్రభుత్వం తెప్పించి 51శాతం ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలని కోరుతూ తపస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ విధానాన్ని కల్పించాలని, బకాయి పడ్డ ఆరు డిఏలను వెంటనే ప్రకటించాలని, కేజీబీవీ ఉద్యోగులకు ఎంటిఎస్ స్కేలు వర్తింపజేయాలని, మోడల్ స్కూల్ స్కూల్ ఉద్యోగులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలకు సంబంధించి వార్షిక క్యాలెండర్ ను రూపొందించి అమలు చె యాలని తపస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు బోరపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్, బక్క శెట్టి రవీందర్, ద్యావనపల్లి విష్ణు, శీలం రాజేష్, బండి ప్రవీణ్, కనపర్తి సంతోష్, కాశెట్టి శ్రీనివాస్, బుగ్గారపు హరీష్, కాశెట్టి వెంకటరమణ, గొల్లపెల్లి రాజేశ్వర్, సందుపట్ల రమేష్,చల్ల కృష్ణ, అప్సర్, పోచన్న, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే మధు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జిఎం కార్యాలయం వద్ద సింగరేణి అధికారులు చేపట్టిన దీక్షలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సంఘీభావం తెలిపారు.అదికారులు తలపెట్టిన దిక్షా శనివారం 6వ,రోజుకు చెరింది. అధికారులకు సంఘీభావం మాజి ఎమ్మెల్యే పుట్ట మధు ప్రకటించారు .ఇందులో అర్జీ-3 & ఏపీఏబి ఏరియాలో రిలే నిరాహార దీక్షలలో అర్జీ-3 & ఏపీఏ అదికారులు ఉన్నారు.వారిలో వారిలోఆత్మూరి ఉదయభాస్కర్ డీజీఎం(ఈ&ఏం), ఏరియా ఇంజినీర్, అర్జీ 3 జిఎంఓ.టీ. రాజశేఖర్, అడిషనల్ మేనేజర్, ఓసి.పి-2 తుమ్మ మధుసూదన్, అడిషనల్ మేనేజర్, ఓసి.పి-2.శ్రీపాద సతీష్ చక్రవర్తి, డీజీఎం(ఈఏఎం), ఓసి.పి-2.ఎండి.ఆసిఫ్,డిప్యూటీ పర్సనల్ మేనేజర్,పర్సనల్,జి.ఎం.ఓ రెండ్ల మునీందర్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఈఎఎం),ఏ.ఎల్.పీ ఏపిఏ.కుదిరే.అనిల్ కుమార్ డిప్యూటీ మేనేజర్,ఏ.ఎల్.పీ ఏపిఏ పెద్దాల. ఆంజనేయ స్వామి.సర్వే ఆఫీసర్, ఏ.ఎల్.పీ ఏపిఏ కోకా సాయి స్వరూప్ సీనియర్ పి.ఓ ఓసిఏం-1 ఆడేపు రవీందర్ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఈ&ఎం),ఓసి.పి-2.హాడెపు. వెంకటేశం,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఎఎం),132కెవి ఎస్ ఎస్.భూక్యా. నరేష్.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ&ఎం) ,ఏ.ఎల్.పీఏపిఏ.శ్రీ,కే.నాగేశ్వర రావు. జిఎం ఏపీఏ మరియు అర్జీ 3ఉ ఏపీఏ ఏరియాల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షా మాలలు వేసి 6వ రోజు నిరాహార దీక్షా పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపాలిటీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జూలై 4 :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ 24 గంటలు పనిచేసే హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా డ్రైనేజీలు పొంగిపొర్లడం రోడ్లపై నీరు నిలిచిపోవడం,గుంతలు ఏర్పడటం, చెట్లు/గోడలు కూలడం, పారిశుధ్య, విద్యుత్ సంబంధిత సమస్యలు తదితర అత్యవసర మున్సిపల్ సేవలపై ఫిర్యాదుల కోసం ప్రజలు 7330653331 నంబర్‌కు ఎప్పుడైనా ఫోన్ చేయవచ్చని కమిషనర్ సూచించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని వివరించారు.వర్షాల సమయంలో అవసరం లేకుండా నీరు నిలిచిన ప్రాంతాలకు వెళ్లవద్దని, కాలువలు,చెరువులు,వాగులు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సత్యప్రణవ్ కోరారు.విద్యుత్ తీగలు తెగిపడితే వాటికి దూరంగా ఉండి వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారంతో వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-36మంది లబ్ధిదారులకు చెక్కుల అందజేత**



**చురకలు విలేకరి,మల్లాపూర్,జులై 4 :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలం లోని ముత్యంపేట,రాఘవపేట,ఒబులాపూర్ తండా,మొగిలిపేట, ధామ్ రాజ్ పల్లి, వాల్గొండ,మల్లాపూర్,గొర్రెపల్లి,రేగుంట,సాతారం, చిట్టాపూర్, కుస్తాపూర్ గ్రామాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి 36 మంది లబ్ధిదారులకు రూ.పదకొండు లక్షల యాభై రెండు వేల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు లబ్దిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జూలై 4 :** మహనీయులు దొడ్డి కొమురయ్య 80 వర్ధంతి నీ పురస్కరించుకొని శనివారం మండలంలోని ఆత్మకూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 80 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి అయన చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళు ర్పించారు.తెలంగాణ రైతు ఉద్యమ సాయుధ దశలో అయన చేసిన పోరాట సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డా:మొండి మహేష్,సర్పంచ్ చిట్యాల రాజారాం, ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, కార్యదర్శి కందరి మహేష్, జిపిఓ రాజేష్,విడిసి ఛైర్మెన్ గాండ్ల సంపత్,వైస్ చైర్మన్ నోముల రవి,చౌట్పల్లి అంజయ్య,డా:మురళి, డా:భూమేష్ మరియు కురుమ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 04 :** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నియామకమైన కొత్త పాలవర్గాలు శనివారం కొలువు దీరాయి.తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, నుస్తులాపూర్,శంకరపట్నం మండలం తాడికల్,మెట్‌పల్లి,గద్దపాక సింగిల్ విండోలకు చైర్మన్లు, డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.



**పోరండ్లలో.. .**

పోరండ్ల సొసైటీ చైర్మన్ గా గోపు మల్లారెడ్డి, డైరెక్టర్లుగా జాల లక్ష్మి, ఐతం వెంకటయ్య,పెండ్యాల కొండల్ రెడ్డి, పైడిపల్లి స్వామి,మాదన అంజయ్య, బొజ్జ పరుషరాములు,యాళ్ల రమ, బి.ఎల్లయ్య, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, సుధగోని ఆంజనేయులు, జేజెల కనుకమ్మ,పారునంది దుర్గయ్యలు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు,పార్టీ నాయకులు చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతి రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్,కంది అశోక్ రెడ్డి,సిరిగినేని కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

**నుస్తులాపూర్ లో...**

నుస్తులాపూర్ సింగిల్ విండో కొత్త కార్యవర్గం కొలువుదీరింది.చైర్మన్‌గా మోరపల్లి రమణారెడ్డి,డైరెక్టర్లుగా జక్కుల కేశవులు,పాకాల మంజుల,కాసర్ల సంపత్,గుంటి వేణు,పోల్సాని సత్య నారాయణరావు,కెంసారపు రాజయ్య, పొన్నాల చిరంజీవి,కొమ్మెర మల్లారెడ్డి, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, నరహరి సుధాకర్ రెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్,ఉప్పులేటి శాంతమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధ గోని లక్ష్మీనారాయణగౌడ్,మాజీ ఎంపీపీ లు కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగా రావు,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్,సిరిగినేని కొండల్ రావు,కొత్త తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**తాడికల్‌లో...**

తాడికల్ సింగిల్ విండో చైర్మన్‌గా కీసర సంపత్,డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య,తుమ్మేటి కొండల్ రెడ్డి,గీట్ల గోపాల్ రెడ్డి,సంబు తిరుపతి,గాజుల లస్మవ్వ,సుద్దాల రాజేందర్,జనగాం రాజయ్య,తిరుపతి సమ్మయ్య, పింగళి జయలక్ష్మి,తాళ్లపల్లి కొమురయ్య ఓదెల రాజయ్య,కలకుంట్ల సత్యనారాయణ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,పార్టీ నాయకులు దుర్గం తిరుపతి,అజయ్ తోపాటు పలువురు సర్పంచులు,పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లిలో...**

మెట్‌పల్లి సింగిల్ విండో పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. చైర్మన్‌గా గాజుల మహేశ్, డైరెక్టర్లుగా పొన్నోజు సదానందం,నాంపెల్లి శ్రీనివాస్ ,పెద్ది ముత్తారెడ్డి,అంబాల కోటి , గాజుల నిర్మల,బొల్లిపల్లి శ్రీనివాస్ , అంగిడి సారయ్య,బొమ్మెన గట్టయ్య ,దుబ్బాల సమ్మక్క ప్రమాణ స్వీకారం చేశారు. మెట్పల్లి సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి సదయ్య వీరిచేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టె మధు తదితరులు పాల్గొన్నారు.


**గద్దపాకలో...**

గద్దపాక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన పాలకవర్గం శనివారం ప్రమాణస్వీకారం చేసింది. చైర్మన్ గా గోపగోని బస్వయ్య గౌడ్, డైరెక్టర్లుగా చింతిరెడ్డి రాజిరెడ్డి, రేవెల్లె ఓదెలు,పలకల కరుణాకర్ రెడ్డి, బైకం సతీష్.శనిగరపు రాజు,గాజుల రాజేశ్వరి, గట్టు రాధ,మేచినేని రామారావు, గుర్రం మహేందర్, ఎం.యాదయ్య, పోరెడ్డి స్వరూప, పెసరు మల్లేశం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సహకారశాక ఆడిటర్ తిరుమల్ రావు వారిచేత ప్రమాణం చేయించారు.

# ఘనంగా ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణ పూర్ గ్రామ శివారులో మాల సంఘం ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టను శనివారం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం హోమం చేసి బలిహారణం చేశారు.శనివారం ఉదయం హోమం చేసి అర్చకులు ముత్యాల పోచమ్మ విగ్రహాన్ని జలాధి వాసం పుష్పాదివాసం ఫలాదివాసం చేశారు అనంతరం అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట చేసి నెలకొల్పారు అమ్మవారి బోనాలను బైండ్ల వారు ఆటపాటలతో ఆలయం వద్దకు తెచ్చారు.పాత ఆల యాన్ని తీసివేసి పునర్నిర్మాణంలో భాగంగా కొత్త ఆలయాన్ని నిర్మించారు అమ్మవారి ప్రతిష్ఠానంతరం గ్రామ స్తులందరూ అమ్మవారిని దర్శించు కున్నారు అనంతరం మాల అంబేద్కర్ సంఘం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి మెండె శ్రీనివాస్ సంఘం నాయకులు అంబటి నర్సయ్య మంతుర్తి రాజయ్య.బురుక కిష్టయ్య బత్తుల బాబు పంతంగి ఆంజనేయులు పాల్గొన్నారు.



# కమాన్‌పూర్ ఎంపీడీవో బదిలీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4 :** కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంకను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు.ఇటీవలే గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించి కమాన్ పూర్ ఎంపీడీవో గా రావడం జరిగింది. ఆమెను పాలకుర్తి మండలానికి బదిలీ చేశారు. అలాగే కాల్వ శ్రీరాంపూర్ ఎంపీ ఓ రమేష్ కు పదోన్నతి కల్పిస్తూ కమాన్పూర్ ఎంపీడీవో గా బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే వేరే జిల్లా నుండి వస్తున్న సురేంద్ర కుమార్ ను కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో గా నియమించారు. ధర్మారం ఎంపీడీవో డి ఆర్ డి ఏ లో, పనిచేస్తున్న ఐ ప్రవీణ్ కుమార్ ను ముత్తారం ఎంపిడిఓ గా బదిలీ చేశారు. ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఎం సురేష్ ను యధావిధిగా కమాన్ పూర్ మండలానికి సూపరింటెంట్ గా పంపించారు.



# మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

**చురకలు విలేఖరి వీణవంక జూలై 04 :** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య అనారోగ్యం తో మరణించగా విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతి దేహం వద్ద నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.. 2000 అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.



# సర్ పత్రాల పూరింపు కోసం ఇద్దరు వాలంటీర్ల ఏర్పాటు

**-జిపి నుండి వేతనాల చెల్లింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 04 :** సర్ పత్రాల పూరింపు కోసం ఇద్దరు వాలంటీర్ల ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ ఓటర్ల సౌకర్యం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో “ హెల్ప్ డెస్క్” ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి సదుపాయాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ గ్రామ ఓటర్లను కోరారు.ఇద్దరు వాలంటీర్లు కు గ్రామ పంచాయతీ ద్వారా జీతాలు చెల్లించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామ పంచాయతీ నీ సందర్శించిన మండల తహసీల్దార్ సుజాత సర్పంచ్ పాలకవర్గాన్ని ఆమె అభినందించారు.

# బీఎస్పీ నియోజకవర్గ నూతన కమిటీ నియామకం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 4 :** బహుజన్ సమాజ్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ నూతన కమిటీని శనివారం నియమించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలతో జిల్లా అధ్యక్షుని ఆమోదంతో నియోజకవర్గ అధ్యక్షునిగా గిన్నారపు మహేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కండె తిరుపతి, కార్యదర్శిగా మాతంగి అశోక్ లను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదిలాబాద్ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్, పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే శ్రీనివాస్ హాజరయ్యారు. కొత్త కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు కప్పల రవి కుమార్, నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ ఆశయాలను, బీఎస్పీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బహుజన వర్గాలలో ఉన్న ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై పోరాటం చేయాలని, రానున్న 2028 ఎన్నికలకు బహుజన కులాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా సాగాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మారపెల్లి మొగిలయ్య, సీనియర్ నాయకులు రామ్ రాజేశ్వర్, ఇల్లందుల రమేష్, అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి అందరు సమిష్టిగా పని చేయాలి

**-పార్టీకి సేవ చేస్తేనే గుర్తింపు వస్తుంది**
**-ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం**
**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 04 :** కాంగ్రెస్ పార్టీ మహాసముద్రంలాంటిది అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని ఏఎంసి చైర్మన్ షేక్ సబేరాబేగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్‌బాయ్ ఏజిపి పసుల కృష్ణలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికలతో పాటు ఎంపీ ఎంపీటీసీ జెడ్పీటీసీ సింగిల్ విండో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమాన్ని ప్రజలకు వివరించి అన్ని స్థానాలను కైవసం చేసుకోని తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకోవాలని వారు కార్యకర్తలను కోరారు.గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో నిస్వార్థంగా సేవ చేసినందుకు సూడిద రాజేందర్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి దక్కిందన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాజేందర్ కృషి చేసినందు వల్లే ఈ పదవి ఆయనను వరించిందన్నారు.పార్టీ కోసం కేసులను ఎదుర్కోవడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రౌడీ షీటర్ కేసును కూడానమోదుగా చేయించారని అన్నారు హైకోర్టుకు వెళ్లి తన పైన ఉన్న రౌడీషీటర్ కేసు నిరాదరమని కొట్టివేయించుకోవడం జరిగిందని పార్టీ ఏ పని అప్పజెప్పిన చేసే సామర్థ్యం ఉందని అధిష్టానం గుర్తించడం జరిగిందన్నారు.ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రాజేందర్ పై నమ్మకం ఉంచిఈ పదవిని అప్పగించడం జరిగిందన్నారు ఒకవైపు ప్రభుత్వం మరొకవైపు పార్టీని సమానంగా నడిపిస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు మరోవైపు కొనసాగించడం జరుగుతుందన్నారు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కార్యకర్త గడపగడపకు చేరవేయాలని పిలుపునిచ్చారు.గత రెండు సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి విజయవంతంగా సద్ది లక్ష్మారెడ్డి నడిపారని అలాగే సుడిద రాజేందర్ కూడా నడపాలని ఆశిస్తున్నట్టు శు భాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి సర్పంచులు కల్లూరు బాపురెడ్డి చిర్రం నాగరాజు యాదవ్ మామిండ్ల కిషన్ నేతట్ల లక్ష్మయ్య మేడిపల్లి జ్యోతి దేవానందం నాగెల్లి వెంకట్రెడ్డి నాయకులు వంగ గిరిధర్ రెడ్డి షేక్ గౌస్ ఎస్ కే సాహెబ్ చెన్ని బాబు బండారి బాల్రెడ్డి గంట బుచ్చగౌడ్ దేవేందర్ నంది కిషన్ ఏలూరు రాజయ్య గుర్రం రాములు చేపూరి రాజేశం సంతోష్ గౌడ్ డాక్టర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



### ఓటరు వివరాలు...

# ఎన్యుమరేషన్ ఫారంలలో నింపి బిఎల్ఓలకు అందించాలి

**- ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్**



**చురకలు ప్రతినిధి,ఇబ్రహింపట్నం జులై 04 :** ఓటరు వివరాలు ఎన్యుమరేషన్ ఫారంలలో నింపి బిఎల్ ఓలకు అందించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు.శనివారం మండలంలోని ఎర్దండి,ములరాంపుర్ గ్రామలలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బియల్ఓ,సుపర్ వైజర్,బిఎల్ఎ ఎన్యుమరేషన్ ఫారంలను పంపిణీ కార్యక్రమం 30రోజున ముగిసిన నందున,ఈ నెల 1 వ తారీకు నుండి ఎన్యుమరేషన్ ఫారంలో ఓటరు వివరాలను నింపిన ఫారంలను, బియల్ ఓఅందచేసే ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమమును విజయవంతం చెయ్యుటకు, గ్రామస్తులు తమ వంతు సహాయ సహకారాలు అంద చెయ్యాలని తహసిల్దార్ సుచించారు. 24వరకు తిరిగి ఓటరు వివరాలను నింపి ఫారంలను బియల్ ఓ స్వీకరించబడునని చేసారు.ఇట్టి కార్యక్రమంలో భూత్ స్తాయి ఏజెంట్ల పాత్ర విశేసమైనది. వీరి ద్వారా అన్ని పోలింగ్ భూతులలో ఇట్టి ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం జరుపుకోనుటకు నిబందనల ప్రకారం కార్య క్రమము ను విజయవంతం చేసి,సహాయ సహకారా లు అందించాలనితహశీల్దార్ కోరారు. అనంతరం,ఎర్దండిగ్రామంలో మధ్యాహ్న భోజన పథకంను తహశీల్దార్ పరిశీ లించినారు.పిల్లలతో మాట్లాడి భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రెవంత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల జీవితాలకు లయన్స్ క్లబ్ సేవలు




**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూలై 4 :** లయన్స్ క్లబ్ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్తంగా అందించిన ఉచిత వైద్య సేవలతో చీకట్లను తరిమికొట్టి, సరికొత్త చూపుతో 38 మంది రోగులు సురక్షితంగా తమ స్వగ్రామమైన భీమ్‌రాజ్‌పల్లికి రెండు రోజుల అనంతరం శనివారం చేరుకున్నారు.గురువారం భీమ్రాజు పల్లి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి అదే రోజు కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి కంటి ఆపరేషన్ నిర్వహించారు.గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మన కుమార్, చంద్రశేఖర్, సురేష్, గ్రామ పెద్దలు సింగారపు దొంగయ్య, లచ్చయ్య,కంది స్వామి,రేవల్లే సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్, మల్టీపర్పస్ వర్కర్ కంది గంగాధర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కొత్తగట్టులో..జర్నలిస్ట్ కాలనీ సమస్యలు పరిష్కరించిన గ్రామపంచాయతీ

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 4 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో జర్నలిస్ట్ కాలనీ (కోరెం వాడ)లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామపంచాయతీ పరిష్కరించింది.ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య రోడ్ల సమస్యలను సీనియర్ పాత్రికేయుడు కోరెం సుధాకర్ రెడ్డి కార్యదర్శి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఆయన కారోబార్ తిరుపతిరావు,సిబ్బంది సారయ్య, దేవేంద్రలతో వచ్చి పారిశుద్ధ్య, రోడ్ల సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగరావు జన్మదిన వేడుకలు





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై(04) :** తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి కళవేదికలో,ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో నర్సింగరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసుకోని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు,జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న,ధర్మపురి నియోజకవర్గ మామిడి రైతుల అవగాహన సదస్సు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 04 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ రైతు వేదిక ఆవరణలో ఈనెల 6న ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మామిడి రైతుల అవగాహన సదస్సును ధర్మపురి నియోజక వర్గ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమశాఖ అధికారి లత కోరారు.మామిడి తోట కొమ్మ కత్తిరింపులు,నీటి ఎరువుల యాజమాన్యం చీడపీడల నివారణ,వాడవల సిన ఎరువుల మోతాదు, పిచికారి చేయవలసిన కొత్తరకం మందుల గురించి రైతులకు అవగాహన కల్పించడానికి కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రి జిస్ట్రార్ డాక్టర్ ఎ,భగవాన్ మామిడి రైతులకు వివరించ నున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ధర్మపురి నియోజక వర్గంలోని మామిడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని మామిడి తోటల పెంపకం కు సంబంచిన మెలుకువలు తెలుసుకొని లబ్ధి పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యానశాఖ ధర్మపురి డివిజనల్ అధికారి అర్చన కోరారు.

# సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**-విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయం**

**-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల నిధులతో వైఐఐఆర్ఎస్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, శంకుస్థాపన**





**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల జూలై 04 :** సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) నిర్మాణానికి శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిలుగా హాజరై శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ నియోజకవర్గనికి ఒక మణిహారంగా నిలుస్తుందని తెలిపారు. త్వరలోనే చందుర్తి -మోత్కూరావు పేట రోడ్డుకు భూమి పూజ చేసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూల మార్పులు చేస్తున్నారని వివరించారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందజేస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 2600 మంది విద్యార్థులు చదువుతారని, భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తారని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారి సహకారం మరువలేనిదని కొనియాడారు.ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రుద్రంగిలో 10 ఎకరాల్లో రూ.46 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఆరు కోర్సులు.. 200 పైగా విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. మండేపల్లిలో ఇప్పటికే కొన సాగు తుందని వివరించారు. హైదారాబాద్, డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఇటీవల ఆరుట్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో వసతులు, విద్యా బోధనపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. త్వరలో వేములవాడ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజలకు సీఎం రేవంత్రెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు.జిల్లా గత యాసంగి సీజన్ కంటే ఈ ఏడాది దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఎక్కువ చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మర్రిపల్లిలో 40 ఎకరాల స్థలంలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, దీంతో రైతులకు భూసార పరీక్షలు చేసేందుకు ఉపయోగపడుతుందని, విత్తనాలు ఇతర సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో అభివృద్ధి విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే 40 ఎకరాల్లో అత్యాధునిక గోశాల నిర్మాణం చేయనున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నేతన్నలకు కోటి ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. రూ. 300 కోట్ల బకాయిల విడుదల చేశామని గుర్తు చేశారు.వేములవాడ మూల వాగుపై బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతు న్నాయని తెలిపారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ (హ్యామ్) కింద వేములవాడ - సిరికొండ మార్గం, ఇతర చోట్ల రోడ్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. మధ్య మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడానని గుర్తు చేశారు. జిల్లాలో నూతన గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు స్థలాలు గుర్తిస్తున్నారని తెలిపారు. రూ. 1000 కోట్ల నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో చేయిస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, జిల్లా పురోగతిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలువు నిచ్చారు.

**అన్ని వసతులతో విద్యాలయం ..**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గంలో అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దేశాలు, ప్రాంతాల్లో అధ్యయనం చేయించారని పేర్కొన్నారు. మూడపల్లిలో అనువుగా ఉన్న స్థలాన్ని స్కూల్ కోసం కేటాయించామని వెల్లడించారు. వేములవాడకు దగ్గరలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రత్యేక వసతి గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్ లు, అత్యాధునిక వసతులు అందుబాటు లోకి వస్తాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే కామన్ మెనూ ప్రకారం ప్రకటించారని , ప్రతి వారం చికెన్, మటన్, ఇతర ఆహార పదార్థాలను పక్కాగా అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేసి . భోజనం, వసతులు పరిశీలించి.. వారితో కలిసి భోజనం చేసి నివేదిక ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో 61 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మంచి ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేయగా, 60 చోట్ల పనులు మొదలు అయ్యాయని తెలిపారు. జిల్లాలో దాదాపు 18 నెలల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుందరెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ రవీందర్, ఈఈ అశోక్ కుమార్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసిల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్, సర్పంచ్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# మహనీయుల సేవలు చిరస్మరణీయం

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 4 :** మహనీయుల సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కొనియాడారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నివాళి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు ఉద్యమ సాయుధ దశలో చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి కె. జయరాజ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కిషన్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడే కోటిలింగాల,వెల్గటూర్‌లో మంత్రి అడ్లూరి పర్యటన

**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జులై 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు కోటిలింగాలలో ఆదివారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి, శైలెందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 9, గంటలకు కోటిలింగాల శ్రీపార్వతి కోటేశ్వర స్వామిని దర్శించుకొని,గోదావరి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారని, అనంతరం కోటిలింగాల, వెల్గటూర్ గ్రామాల్లో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# చేపల మేతగా చికెన్ వ్యర్థాలు..

**-ప్రజారోగ్యంతో వ్యాపారుల చెలగాటం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 04 :** చికెన్, మటన్‌తో పోల్చుకుంటే కొవ్వు తక్కువగా ఉంటుందని చేపలు తినేవారికి చేదు వార్త సముద్రం లేదా నదుల్లో ప్రాజెక్టలలో పట్టే చేపలు తింటే ఫర్వాలేదు.కానీ,చెరువుల్లో కుంటల్లో పెంచే చేపలు తింటే మాత్రం అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి.ఎందుకంటే..చేపలకు వేస్తున్న మేత ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు ఇటు వలె గుర్తించారు. చేపల మేతకు అవసరమైన ముడి పదార్థాల ధరలు పెరగడంతో కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు. దీంతో కొందరు భారీగా కోళ్ల వ్యర్థాలను సేకరించి,చేపల పెంపకందార్లకు అమ్ముకుంటున్నారు.ఇది కాసులు కురిపిస్తుండటంతో కోళ్ల వ్యర్థాలు టన్నుల కొలది చికెన్ వేస్ట్‌ను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.కోళ్ల వ్యర్థాలతో చేపలను పెంచడం చట్టవిరుద్ధమైనప్పటికీ యథేచ్ఛగా ఈ దందాను కొనసాగిస్తున్నారు.


**యదేచ్ఛగా లోడింగ్..**

ఎల్లారెడ్డిపేట మండలంలో కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి చికెన్ షాపుల్లో మిగిలిపోయినా వ్యర్థాలను సేకరిస్తున్నారు.అనంతరం వాటిని ఇతర రాష్ట్రానికి చేపల చెరువులకు తరలిస్తున్నారు.అలా దినం తప్పి దినం టన్నుల కొలది చికెన్ వ్యర్థాలను తరలిస్తున్నట్టు సమాచారం.అధికారులు వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని పర్యావరణ వేత్తలు స్పష్టం చేస్తున్నారు.

# హుజురాబాద్లో.."వైద్య వ్యాపారం"పై నిఘా ఎక్కడ?

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

హుజరాబాద్ లో వ్యాపారాత్మకంగా నడుస్తున్న ప్రైవేటు దవాఖానాలపై సర్కారు నిఘా కరువైంది. పట్టణంలో సుమారు 20 ప్రైవేటు దవాఖానాలు ఉన్నాయి. కొందరు వైద్యులు వరంగల్ హైదరాబాద్ కరీంనగర్ల నుండి విసిటింగ్ వైద్యులుగా వచ్చి ఇక్కడ పరీక్షలు చికిత్సలు చేస్తున్నారు. దాదాపు అన్ని దావాఖానాల్లోనూ ఆర్ఎంపీలతో సంబంధాలు ఉన్నాయి. గ్రామాల నుండి ఆర్ఎంపీలు కమీషన్ పద్ధతిన రోగులను తీసుకువస్తూ పరీక్షలు చికిత్సలు చేయిస్తున్నారు.కొందరు వైద్యులు డబ్బులకు కక్కుర్తి పడి అవసరం లేకున్నా చికిత్సలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు గర్భాశయం తొలగింపుతో పాటు..కొన్ని సందర్భాల్లో గర్భ విచ్ఛిత్తి సర్జరీలు కూడా రహస్యంగా చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. చాలా దావాఖానాల్లో.. అవసరం




లేకున్నా మందులు రాయడం, మెడికల్ స్టోర్ ల నుండి వైద్యులకు కమీషన్లు వెళ్లడం జరుగుతోంది. ప్రైవేటు దవాఖానాల నిర్వాహకులు తక్కువ సమయంలో కోట్లాది రూపాయలు అర్జించినట్టు విమర్శలు ఉన్నాయి. ఇక్కడ రోగుల దోపిడి నిత్య కృత్యమైపోయింది. చాలా దావాఖానాల్లో అర్హత లేని సిబ్బంది ఉన్నారు. మెడికల్ షాపులు కూడా ఫార్మసీ సర్టిఫికెట్ ఒకరిది ఉండగా నిర్వహించే వ్యక్తులు వేరేగా ఉన్నారు. అలాగే నాణ్యత లేని మందులు, జనరిక్ మందులు విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దవాఖానాలపై ఇటు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల, మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల నిఘా పూర్తిగా కొరబడింది. ఇక్కడ ప్రైవేటు దవాఖానాల్లో చికిత్సలు వికటించి రోగులు మృతి చెందిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎవరైనా రోగులు మృతి చెందితే వారి బంధువులతో మాట్లాడి పెద్దమనుషులను రంగంలోకి దించి డబ్బులతో రహస్యంగా సెటిల్మెంట్లు చేస్తున్నారు. ప్రైవేటు దవాఖానాల వ్యాపారాత్మక ధోరణితో అమాయకులైన గ్రామీణ నిరుపేద నిరక్షరాస్యులైన రోగులు ఇబ్బంది పడడంతో పాటు.. కొందరు డాక్టర్ల మాయమాటలు నమ్మి లక్షలాది రూపాయలు అవసరం లేని వైద్యానికి వెచ్చిస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు . ఇక్కడ రోగుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఇక్కడ జరుగుతున్న వైద్య వ్యాపారాన్ని అరికట్టాల్సి ఉంది.

### ధర్మపురి క్షేత్ర మహా వైభవం..

# తరతరాల వైదిక సంప్రదాయాల వైజ్ఞానిక పీఠం

## ధర్మపురి వేదనాదం.. లోకకల్యాణ మోదం

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

గోదావరి నదీ తీరాన, ప్రకృతి రమణీయత నడుమ వెలిసిన జగత్ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి కేవలం ఒక భౌతిక ఆరాధనా కేంద్రం మాత్రమే కాదు; అది సనాతన వేద సంస్కృతికి, ఆగమశాస్త్ర విధానాలకు, పౌరాణిక ఆచారాలకు సజీవ ప్రతీకగా నిలిచిన ఒక మహా వైజ్ఞానిక పీఠం.తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటున్నదా అన్నట్టు నదీ తీరాన వెలసిన ప్రవహించే గోదావరి పవిత్ర జలాల సాక్షిగా శతాబ్దాలుగా విరాజిల్లుతున్న ఈ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం,భారతీయ ఆధ్యాత్మిక చైతన్యాన్ని దిక్కులన్నింటికీ ప్రసరింప జేస్తోంది.ఈ క్షేత్రానికి ఉన్న అనేక విశిష్టతలలో అత్యంత అరుదైనది, శతాబ్దాల చరిత్ర కలిగినది ఇక్కడి వైదిక ఆశీర్వచనాల పరంపర.చరిత్ర పుటలను తిరగేస్తే, శాతవాహనుల కాలం నుండి కాకతీయులు,విజయనగర చక్రవర్తులు, ఆ తదుపరి కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన స్థానిక జమీందారుల వరకు అందరూ ధర్మపురి వైదిక వైభవానికి దాసోహమన్నారు.నాటి రాజులు, మహారాజులు మొదలుకొని నేటి ఆధునిక ప్రజాస్వామ్యంలో దేశ సర్వోన్నత పదవులను అధిష్టించిన రాష్ట్రపతులు,గవర్నర్లు,ముఖ్యమంత్రులు, న్యాయమూర్తులు మరియు ఉన్నతాధికారుల వరకు ఎవ్వరు ఈ క్షేత్రాన్ని దర్శించినా, ఇక్కడి వేదపండితులు



సామూహికంగా వేదమంత్రాల ఘోషతో ఆశీర్వచనం చేయడం వందల ఏళ్లుగా నిలిచిన ఆధ్యాత్మిక వారసత్వానికి అద్దం పడుతోంది. ధర్మపురిలో నివసించే బ్రాహ్మణ కుటుంబాలలో నూటికి డెబ్బై శాతం కంటే ఎక్కువ కుటుంబాలు తరతరాలుగా వేదాధ్యయనాన్ని, శ్రౌత స్మార్త కర్మలను తమ జీవన విధానంగా మలచుకోవడం వల్లే ఈ క్షేత్రం నిరంతర వేదధ్వనులతో మారుమోగుతోంది.భారతీయ సనాతన సంస్కృతిలో వేదాలు అపౌరుషేయాలు,అంటే మానవ నిర్మితం కాని పరమ సత్యాలు.ఈ వేదమంత్రాల ద్వారా కేవలం ఒక వ్యక్తిగత స్వార్థాన్ని కాకుండా,సమష్టి లోకక్షేమాన్ని ఆకాంక్షించడం అనాదిగా వస్తున్న ఆచారం.ధర్మపురి క్షేత్రంలో జరిగే ఆశీర్వచన విశిష్టతను గమనిస్తే, ఇక్కడ పఠించే ప్రతి మంత్రం వెనుక సమాజహితం దాగి ఉంటుంది. ఆలయానికి వచ్చే విశిష్ట అతిథులకు లేదా సామాన్య భక్తులకు వేదపండితులు సమష్టిగా కూర్చుని ఆశీర్వదించేటప్పుడు ఋగ్వేదంలోని సౌరసూక్తం,యజుర్వేదంలోని నమక చమకాలు,సామవేద గానం,అథర్వవేదంలోని శాంతి మంత్రాలను లయబద్ధంగా పఠించే సాంప్రదాయం అనాదిగా కొనసాగింది.ముఖ్యంగా ఆయుష్యసూక్తం,స్వస్తివాచనాలు చదువుతున్నప్పుడు ఆ ధ్వని తరంగాలు గోదావరి తీరమంతటా వ్యాపించి భక్తులలో ఒక అపూర్వమైన మానసిక ప్రశాంతతను,ఆధ్యాత్మిక ఉద్వేగాన్ని కలిగిస్తాయి.ధర్మపురిలో ఈ ఆశీర్వచనం కేవలం ఒక ఔపచారిక ప్రక్రియ కాదు; అది సకల జనుల ఆయురారోగ్యాలను, దేశ రక్షణను,సకాలంలో వర్షాలు కురిసి ధాన్య సమృద్ధి కలగాలని కోరే విశ్వజనీన ప్రార్థన."స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః"మరియు"లోకాః సమస్తాఃసుఖినో భవంతు"అనే మహోన్నత భావనలు ప్రతి ఆశీర్వచన మంత్రంలోనూ అంతర్లీనంగా ధ్వనిస్తూ, సమాజ శ్రేయస్సే పరమావధిగా సాగుతాయి.ఈ క్షేత్రంలోని వైదిక ఆశీర్వచనాల వెనుక ఉన్న పండితుల క్రమశిక్షణ,నియమ నిష్ఠలు అత్యంత అసమానమైనవి.ఉదయాన్నే గోదావరి నదిలో పవిత్ర స్నానమాచరించి, సాంప్రదాయ పంచెకట్టు,ఉత్తరీయం ధరించి,నొసట విభూతి లేదా నామాలు దిద్ది,శిఖతో యజ్ఞోపవీతాన్ని సంస్కరించుకుని పండితులు ఆలయ మండపంలో ఆశీర్వచనానికి సిద్ధమయ్యే అపురూప అసమాన సన్నివేశాలు ధర్మపురికి మాత్రమే సొంతం.వేద స్వరాలలో ఉదాత్త,అనుదాత్త,స్వరిత అనే నియమాలను పాటిస్తూ,ఒక అక్షరం లేదా ఒక చిన్నపొల్లు శబ్దం కూడా మారకుండా గురు ముఖతః నేర్చుకున్న ఖచ్చితత్వంతో మంత్రోచ్చారణ చేయడం ఇక్కడి పండితుల ప్రత్యేకత. ఒక్కొక్కప్పుడు ఆలయ బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవాలు,పవిత్రోత్సవాలు, నరసింహ జయంతి మరియు వైకుంఠ ఏకాదశి వంటి మహా పర్వదినాలలో యాభై నుండి వంద మంది వేదపండితులు ఏకకాలంలో ఒకే స్వరంతో మంత్రాలను ఘోషిస్తున్నప్పుడు ఆ దృశ్యం అపురూపంగా,ఆ నాదం అద్భుతంగా ఉండేది.ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో మరియు ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాల తరుణంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఈ వేదఘోష ఒక దివ్యానుభూతిని ప్రసాదిస్తుంది.గణాంకాల ప్రకారం,సాధారణ రోజుల్లో ప్రతిరోజూ వేలాది మంది,పర్వదినాల్లో లక్షకు పైగా భక్తులు సందర్శించే ఈ క్షేత్రంలో,వేదమంత్రాల శ్రవణం కోసమే గంటల తరబడి నిరీక్షించే భక్తులు ఎందరో ఉన్నారు.ధర్మపురి క్షేత్రం ఇంతటి వైదిక వైభవాన్ని తరం నుండి తరానికి సగర్వంగా మోసుకురావడానికి ఇక్కడి ప్రాచీన గురుకుల విద్యాలయాలు ప్రధాన కారణం.చిన్న వయసులోనే, అంటే ఎనిమిది నుండి పదేళ్ల ప్రాయంలోనే బాలలను చేర్చుకుని,వారికి సంహితలు,బ్రాహ్మణాలు,ఆరణ్యకాలు, ఉపనిషత్తులతో పాటు స్వరశిక్షణను కఠోరమైన నియమాల మధ్య బోధిస్తారు.ఆధునిక కాలంలో సాంకేతిక విప్లవం వచ్చి, మానవ జీవనశైలి మొత్తం యంత్రమయంగా మారిపోతున్న తరుణంలో కూడా,ఈ వేద అభ్యసన సాధనాలు ప్రాచీన గురుశిష్య పరంపరకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే



## -జగిత్యాల ఆర్డీవో పి. మధు సూదన్

చురకలు విలేకరి,జగిత్యాల,జులై 4 : వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించి, వేధింపులకు గురిచేస్తే వారి కొడుకులకు,కోడళ్ళకు,కూతుర్లకు,వారసులకు జైలు శిక్ష విధిస్తామని,తల్లి దండ్రుల నుంచి కొడుకులు, కూతుర్లు పొందిన ఆస్తులను తిరిగి వారి తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి జరుగుతుందని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో పి. మధు సూదన్ హెచ్చరించారు.శనివారం వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధుసూదన్ ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చుక్క రమ, ఇదే మండలం పెద్ద నక్కల పేట కు చెందిన గూడూరి లచ్చవ్వ, రాయికల్ మండలకేంద్రం కు చెందిన అబ్దుల్ అలీం, రాయికల్ మండలంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బియ్యని రాజి రెడ్డి, చింతలూర్ గ్రామానికి చెందిన అనుపురం నాగయ్య, జగిత్యాల మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆకుల భూమక్క అనే వృద్ధుల కేసుల్లో కొడుకులు, కూతుర్లు, కోడళ్ళను, అల్లుళ్లను, మనుమలను,వారసులను విచారించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపిస్తూ న్యాయం చేయాలని కోరారు.విచారణకు హాజరు కాని వారికి చట్ట పరమైన చర్యలకు ఆర్డీవో నోటీసులు జారీచేశారు.విచారణల్లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కాన్సిలియేషన్ అధికారి పి. సీ. హన్మంత్ రెడ్డి,వృద్ధుల చట్టం సీనియర్ సహాయకుడు రాజ శేఖర్ పాల్గొన్నారు.

# చదువు తోడుంటే ఏదైనా సాధించవచ్చు



## -విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థితి చేరుకోవాలి
## -స్థానిక కౌన్సిలర్ లైశెట్టి రజిత రాజు

చురకలు ప్రతినిధి,మంథని, జులై 4 : చదువు మన తోడుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని మంథని మున్సిపల్ కౌన్సిలర్ లైశెట్టి రజిత రాజు పేర్కొన్నారు.శనివారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు)లో ఆరవ తరగతి విద్యార్థులకు స్థానికకౌన్సిలర్ లైశెట్టి రజిత రాజు బోర్డు బహుకరించారు. పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి, ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ రజిత రాజు బోర్డును విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రజిత రాజు మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి జీవితంలో పైకి రావాలని సూచించారు. గురువులు చెప్పిన మాటలు వింటూ పాఠశాలకు,తమ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు. చదువు విలువ తెలుసు కాబట్టి విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,ఐటీ, పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,సోషల్ వెల్ఫేర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాలు అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు.గురుకులంలో విద్యను ఎంతో చక్కగా అందిస్తున్నారని, ఇక్కడ వసతులు కూడా విద్యార్థులకు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులంతా బోర్డును బహుకరించినందుకు కౌన్సిలర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ రజిత దంపతులను ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు వనిత, లింగయ్య, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.